www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 17 | ఆగస్టు | 2025
పేజీలు : 8

# మూగబోయిన ప్రశ్నించే గొంతుక

## -బాధిత ప్రజల ధిక్కార స్వరం అయోధ్య



ఓ ప్రశ్నించే గొంతుక మూగబోయింది. సమస్య ఏదైనా ఎవరితో మాట్లాడాలన్న జంకు, బొంకు లేకుండా ప్రజల పక్షాన ప్రశ్నించే ఆ గొంతుక శాశ్వతంగా ప్రజల నుంచి దూరమైంది. నాలుగు దశాబ్దాల కమ్యూనిస్టు ఉద్యమంతో మమేకమై నీ నా తమ పర బేధం లేకుండా తన దగ్గరకు వచ్చిన వారికి ఎర్ర జెండా సాక్షిగా సమస్యలు పరిష్కరించి అండగా నిలబడిన వ్యక్తి దూరమవ్వడం అత్యంత బాధాకరం. జననం సామాన్యమే అయినా తన జీవిత కాలం పేద ప్రజలకు అండగా నిలిచి చరిత్రలో తనకంటూ స్థానం సంపాదించుకున్న కమ్యూనిస్టు ఉద్యమ దిగ్గజం బొల్లోజు అయోధ్య. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, సొసైటీ అధ్యక్షునిగా పని చేసిన అయోధ్య ఈనెల ఆరున సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం విధితమే. అయోధ్య కుటుంబం ఇప్పటి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజక వర్గంలోని గానబండ్ల గ్రామం నుంచి మణుగూరు సమీపంలోని రామానుజవరం గ్రామానికి వలస వచ్చింది. సాంప్రదాయ కమ్యూనిస్టు కుటుంబం కావడంతో ముగ్గురు అన్నదమ్ముల్లో చిన్నవాడైనా అయోధ్య కమ్యూనిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడై గ్రామ స్థాయిలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. దాట్ల వెంకటేశ్వరబాబు, మైసా కొండయ్య, పాకాలపాటి వెంకటేశ్వరరావు (పెద్దబ్బాయి)తో కలిసి మణుగూరు ప్రాంతంలో ఒక బలమైన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో భాగస్వామ్యమయ్యాడు. ఈ ప్రాంతంలో అనేక గ్రామాలు నిర్మాణంలో అయోధ్య పాత్ర వెలకట్టలేనిది. ఒకపక్క పోడు భూములకు పట్టాలు సాధించడం, భూమి లేని పేదలకు పోడు నరికి సాగు చేసుకునే అవకాశం కల్పించడం మరో పక్క వారు నివసించేందుకు గ్రామాలు నిర్మించడం అయోధ్యతో పాటు అప్పటి కమ్యూనిస్టు నాయకుల నేతృత్వంలో జరిగింది. ఆయన ముక్కుసూటి తనం ఎంతో మంది అభిమానులతో పాటు కొందరు శత్రువులను కూడా తెచ్చిపెట్టిన మాట వాస్తవం. అయినా తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశాడు. మూడు దశాబ్దాల క్రితం మణుగూరు ప్రాంతంలో అప్పటి పీపుల్స్‌వార్ చాలా బలంగా ఉండేది. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోడు సాగు పెంపుదల, గ్రామాల నిర్మాణ చూసి కమ్యూనిస్టు ఉద్యమం బలపడితే తమకు ప్రమాదమని భావించారు. అయోధ్యను అడవుల్లోకి తీసుకెళ్లి కొండన్న, మంగన్న దళాలు బెదిరింపులకు పాల్పడ్డాయి. నువ్వు కమ్యూనిస్టు పార్టీ వీడకపోతే ప్రాణం పోగొట్టుకోక తప్పదని కణతిలో తుపాకీ పెట్టి హెచ్చరించారు. అయినా అయోధ్య ససేమీరా అంటూ తెగేసి చెప్పి కడ దాకా కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన ధైర్యశాలి. నాలుగు దశాబ్దాల పాటు మణుగూరు ప్రాంతంలో అత్యంత కీలక నేతగా పని చేశారు. ఎన్నో ప్రజా ఉద్యమాలకు, భూ పోరాటాలకు నాయకత్వం వహించారు. అప్పట్లో మణుగూరు ప్రాంతంలో ఉన్న భూస్వామ్య కుటుంబాలు పలు బెదిరింపులకు పాల్పడ్డాయి. ఓ జమీందారు 250 ఎకరాల భూమిని అయోధ్యకు అప్పగిస్తే దానిని కూడా పేదలకు పంచిన త్యాగశీలి. అసమానతలు లేని, దోపిడీ లేని సమాజం కోసం ఆయన తుదిశ్వాస వరకు పరితపించారు. ఒకప్పటి బూర్గంపాడు ఆ తర్వాత ఆవిర్భావించిన పినపాక నియోజక వర్గాల్లో కింగ్ మేకర్‌గా నిలిచారు అయోధ్య. పలుమార్లు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడమే కాకుండా పార్టీ నిర్ణయానుసారం పొత్తుల్లో ఇతర అభ్యర్థులను సైతం గెలిపించడంలో తనదైన ముద్రవేశారు. కొన్ని సందర్భాల్లో బలమైన సిపిఐని ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు ఏకమైనా అయోధ్య వెనకడుగు వేయలేదు. జెడ్పిటిసిలోనూ, సొసైటీ ఎన్నికల్లోనూ కమ్యూనిస్టు పార్టీ నాయకులతో కలిసి గెలిపించాడు. పార్టీ మాట అయోధ్యకు శిరోధార్యం. రాష్ట్ర, జిల్లా పార్టీలు ఏ నిర్ణయం చేసినా తూచ తప్పకుండా పాటించే వారు. చిన్న రాష్ట్రాలతో అభివృద్ధి సాధ్యమని కమ్యూనిస్టు పార్టీ భావించి ప్రత్యేక తెలంగాణకు మద్దతునిస్తే అయోధ్య దానిని అంగీకరిస్తూ ప్రత్యేక తెలంగాణ కోసం సాగిన ఉద్యమంలో పాల్గొన్నారు. ప్రస్తుత సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి ప్రత్యేక తెలంగాణ కోసం 400 కిలో మీటర్ల పాదయాత్ర చేపట్టి తెలంగాణ సాధనోద్యమంలో అతిపెద్ద కదలికకు కారణమయ్యారు. ప్రజలను కార్యోన్ముఖులను చేశారు. బిటిపిఎస్ నిర్మాణంలో బాధిత ప్రజల పక్షాన నిలిచారు. ఇక్కడ భూములు కోల్పోయిన వారి పక్షాన నిలిచి హేతుబద్ధమైన ప్యాకెజీ ఇప్పించడంతో పాటు అర్హత కలిగిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో అయోధ్య చేసిన కృషి ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికి మరిచిపోలేరు. పార్టీ అండతో పలుమార్లు అధికార పార్టీ ప్రజాప్రతినిధులను కలిసి సింగరేణి ఓపెన్ కాస్ట్, బిటిపిఎస్ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. పార్టీలో ఏ బాధ్యత అప్పగించినా శిరసావహించి ఆ పనిని విజయవంతంగా పూర్తి చేసిన అయోధ్య జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్‌గా, ఉమ్మడి ఖమ్మంజిల్లా అభివృద్ధిలో ఐదేండ్ల పాటు కీలక భూమిక పోషించారు. అప్పటి పాలక వర్గం మిత్రపక్షమే అయినా ప్రజలకు వ్యతిరేకమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు ప్రశ్నించేందుకు, ఆందోళన చేసేందుకు వెనకడుగు వేయలేదు. సొసైటీ అధ్యక్షులుగా ఏజెన్సీ ప్రాంత రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. అయోధ్య ఒక ఉద్యమ ప్రతీక. అయోధ్య ఒక ప్రశ్నించే గొంతుక. అయోధ్య నడిసొస్తున్న అరడుగుల అరుణ పతాక. ప్రజల పక్షాన నిర్వర్తించాల్సిన పలు కర్తవ్యాలు మిగిలి ఉన్నా రోడ్డు ప్రమాద రూపంలో వచ్చిన అకాల మరణం ప్రజల నుంచి ఆయనను దూరం చేసింది. ఎందరినో శోకసంద్రంలో ముంచింది. మణుగూరు పట్టణానికే పెద్ద దిక్కుగా నిలిచిన అయోధ్య మరణాన్ని పేద, మధ్యతరగతి ప్రజలు, కార్మిక, కర్షకులు, వ్యాపార వాణిజ్య వర్గాలు జీర్ణించుకోలేకపోయాయి. కానీ పుట్టుక ఎంత నిజమో మరణము తథ్యమే. కానీ జీవిత కాలంలో తాము చేపట్టిన పనులు, చేసిన త్యాగాలు, నడిచిన బాట, ఎత్తిన జెండా ప్రజల్లో వారిని చిరస్థాయిగా నిలుపుతాయి. కీర్తిని శేషంగా వదిలి వెళ్లినా అయోధ్య కీర్తిశేషులు. మరణించి కూడా ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా మిగిలిన ఆయన అమరజీవి. ఆయన పోరాటాలను నిరంతరం మననం చేసుకుంటూ భవిష్యత్తు ఉద్యమ నిర్మాణమే మనందరి కర్తవ్యం కావాలి. అమరుల ఆశయ సాధనకు పాటు పడటమే సరైన నివాళి.

సంస్మరణ వేళ ......

కామ్రేడ్ బొల్లోజు అయోధ్య పోరాట యాదిలో

ఎస్‌కె సాబీర్ పాషా, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి

# నేడు సిపిఐ నేత అయోధ్య సంస్మరణ సభ



**ప్రజాపక్షం/మణుగూరు :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బొల్లోజు అయోధ్య సంస్మరణ సభ ఆదివారం మణుగూరులోని కిన్నెర కళ్యాణ మండపంలో జరుగుతుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ సంస్మరణ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు హాజరవుతారని పాషా తెలిపారు.






పోరాటయోధునికి అరుణాంజలి



సామాన్యమైన జీవితాన్ని అసమాన్యంగా మార్చుకున్న ధీరుడు.. తుదిశ్వాస వరకు నమ్మిన సిద్ధాంతానికై నిలిచిన మహోన్నతడు... ప్రజాసమస్యల పరిష్కారానికై నిరంతరం తప్పించిన కమ్యూనిస్టు ఎర్రజెండా నీడలో విశ్రమించిన శ్రామికుడు... కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాలకు దన్నుగా నిలిచిన యోధుడు
నాలుగు దశాబ్దాల ఉద్యమ జీవితంలో అలుపెరగని అమరజీవి
సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జెడ్‌పి మాజీ వైస్ చైర్మన్
కా॥ బొల్లోజు అయోధ్య చారి గారికి
అరుణాంజలి

మణుగూరు మండల ప్రజలు

బులియన్ అసోసియేషన్ - మణుగూరు

మెడికల్ అసోసియేషన్ - మణుగూరు యూనియన్

ఎక్సలెంట్ హైస్కూల్ - మణుగూరు

సరస్వతి ఏజెన్సీస్ - మణుగూరు

శ్రీ విద్య టెక్నో జూనియర్ కాలేజ్ - మణుగూరు
కృష్ణవేణి జూనియర్ కాలేజ్ - మణుగూరు

తాళ్ళపల్లి యాదగిరి గౌడ్
మణుగూరు

పోరాటయోధునికి అరుణాంజలి



సామాన్యమైన జీవితాన్ని అసమాన్యంగా మార్చుకున్న ధీరుడు
తుదిశ్వాస వరకు నమ్మిన సిద్ధాంతానికై నిలిచిన మహోన్నతడు
ప్రజాసమస్యల పరిష్కారానికై నిరంతరం తప్పించిన కమ్యూనిస్టు
ఎర్రజెండా నీడలో విశ్రమించిన శ్రామికుడు
కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాలకు దన్నుగా నిలిచిన యోధుడు
నాలుగు దశాబ్దాల ఉద్యమ జీవితంలో అలుపెరగని అమరజీవి
సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
ఉమ్మడి ఖమ్మం జిల్లా జెడ్‌పి మాజీ వైస్ చైర్మన్
కా॥ బొల్లోజు అయోధ్య చారి గారికి
అరుణాంజలి

భారత కమ్యూనిస్టు పార్టీ (CPI)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి

పోరాటయోధునికి అరుణాంజలి



సామాన్యమైన జీవితాన్ని అసమాన్యంగా మార్చుకున్న ధీరుడు
తుదిశ్వాస వరకు నమ్మిన సిద్ధాంతానికై నిలిచిన మహోన్నతడు
ప్రజాసమస్యల పరిష్కారానికై నిరంతరం తప్పించిన కమ్యూనిస్టు
ఎర్రజెండా నీడలో విశ్రమించిన శ్రామికుడు
కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాలకు దన్నుగా నిలిచిన యోధుడు
నాలుగు దశాబ్దాల ఉద్యమ జీవితంలో అలుపెరగని అమరజీవి
సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జెడ్‌పి మాజీ వైస్ చైర్మన్
కా॥ బొల్లోజు అయోధ్య చారి గారికి
అరుణాంజలి

అభిరామ్ HP గ్యాస్ ఏజెన్సీస్
అశ్వాపురం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
ఫోన్: 9701677947

గంటా రాధ గారు
దానధర్మ ట్రస్టు - మణుగూరు
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

పోరాటయోధునికి అరుణాంజలి



సామాన్యమైన జీవితాన్ని అసమాన్యంగా మార్చుకున్న ధీరుడు...
తుదిశ్వాస వరకు నమ్మిన సిద్ధాంతానికై నిలిచిన మహోన్నతడు... ప్రజాసమస్యల పరిష్కారానికై
నిరంతరం తప్పించిన కమ్యూనిస్టు ఎర్రజెండా నీడలో విశ్రమించిన శ్రామికుడు
కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాలకు దన్నుగా నిలిచిన యోధుడు
నాలుగు దశాబ్దాల ఉద్యమ జీవితంలో అలుపెరగని అమరజీవి
సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జెడ్‌పి మాజీ వైస్ చైర్మన్
కా॥ బొల్లోజు అయోధ్య చారి గారికి
అరుణాంజలి

శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ నిర్మాణ కమిటీ
అకినేపల్లి దయానిధి వసంతాచార్యులు - అధ్యక్షులు
నాగార్జున - కార్యదర్శి, తాటికొండ బ్రహ్మచారి, పూనెం రమేష్,
ఉప్పల ధనుంజయాచారి, వారాధి సత్యనారాయణాచారి

మౌనిక రెస్టారెంట్
మణుగూరు

మణుగూరు
వ్యాపారస్తులు

# స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**మున్నేరు, పాలేరు రిజర్వాయర్‌ను పరిశీలించిన అడిషనల్ డిసిపి**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్/కూసుమంచిః** పాలేరునియోజకవర్గంలోని మున్నేరు. పాలేరు రిజర్వయర్‌ను అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాద్‌రావు, కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఖమ్మంరూరల్‌లోని నాయుడుపేటలోని మున్నేరు, కూసుమంచిలోని పాలేరురిజర్వయర్ ప్రాంతాలను ఏసీపీ తిరుపతిరెడ్డితో కలిసి సందర్శించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు, స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీట మునిగిన రోడ్లు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపల వేటకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు,యువత చెరువులు, వాగుల వద్ద సెల్ఫీలు దిగవద్దన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ నెంబర్లు 8712659111 సమాచారం అందివ్వలన్నారు. అలాగే వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్‌తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పరిధిలలోని ఉన్నతస్థాయి పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో పునరావాస కేంద్రాల ఏర్పాటు

**లోతట్టు ప్రాంతాల ప్రజలు తరలింపు**





**ప్రజాపక్షం/వైరాః** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వైరాలోని లోతట్టు ప్రాంతాలైన మున్సిపాలిటీ పరిధిలోని రాజన్న కాలనీ ఇందిరమ్మ కాలనీల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలను ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కొండరాజు కేంద్రానికి తరలించారు. మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు ఈ రెండు ప్రాంతాల్లో పర్యటించి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ఆదేశాల మేరకు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ పునరావాస కేంద్రాలకు లోతట్టు ప్రాంతాలను తరలించి వారికి భోజన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. కొండలరావు కేంద్రంలో భోజనాలను మున్సిపల్ కమీషనర్ చింతా వేణు, ఎస్సై పి.రామారావు, ఎస్సై పవన్ వారికి వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షాలకు బయటకు రావద్దని, లోతట్టు ప్రాంతంలో ప్రజలు పూర్తిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సుధాకర్, శానిటేషన్ అధికారి గుగులోతు వీరన్న, మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్మార్ట్‌కిడ్జ్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఆనంద ఉత్సవాలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో శోభాయమానంగా బృందావనం సెట్టింగ్‌ను అందంగా తీర్చిదిద్దారు. పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడి వేషధారణలతో మురిసిపోయారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే వేడుకలను హుషారుగా ఉత్సాహంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొట్టే సన్నివేశంలో పాల్గొన్నప్పుడు రాధా గోపికల వేషధారణలో ఉన్న చిన్నారులు శ్రీకృష్ణుడిపై రంగు నీళ్లు చల్లే సన్నివేశం మధురానుభూతిని కలిగించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ శ్రీకృష్ణుడు బోధనలు తెలిసిన భగవద్గీత ద్వారా సమాజ తీరుతెన్నులను, మన జీవన విధానాన్ని మార్చుకునే పద్ధతులను తెలియజేసిందని తెలిపారు. శ్రీకృష్ణుడు పురాణ కాలంలో నిర్వహించిన పద్ధతులు నేటి సమాజాన్ని సంపూర్ణంగా మార్చివేసేవిధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : చంద్రావతి





**ప్రజాపక్షం/వైరా/కొణిజర్లః** వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోతు చంద్రావతి శనివారం వైరా నియోజకవర్గ పరిధిలోని కొణిజర్ల మండలం లాలాపురం వద్ద పగిడేరు, నిమ్మవాగుల వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించారు. అదేవిధంగా వైరా రిజర్వాయర్ వద్ద నీటిప్రహాన్ని పరిశీలించారు. వరదల ప్రభావంతో పలు గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోవడంతో గ్రామాల్లోని ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు అందుతున్నాయి. ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విషయాన్ని చంద్రావతి ఫోన్ ద్వారా గ్రామాల్లోని ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రభుత్వం వరద ప్రవాహ ప్రాంతాల్లో వెంటనే వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి పునరావాస కేంద్రాలను అందించాలని అన్నారు. వర్షాల ప్రభావం కొనసగాలనే నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాం గం కూడా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి సౌకర్యాలు కల్పించి నష్టం జరగకుండా చూడాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో బ్రిడ్జిలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అధికారులు గమనించి బ్రిడ్జిని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో బిఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు అండగా నిలవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# చెట్ల కొమ్మలు తొలగింపు



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** విద్యుత్ సరఫరాకు అంతరాయంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమం సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, లైన్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్ ఆధ్వర్యంలో శనివారం శరవేగంగా సాగింది. అసిస్టెంట్ లైన్మెన్ బలరాం, మస్తాన్ వలి తదితర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వర్షాలు, ఈదురుగాలులు పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడుతుండటంతో చెట్ల కొమ్మలు తొలగించటం జరిగిందని లైన్ ఇన్‌స్పెక్టర్ పూర్ణచందర్ తెలిపారు. రాజీవ్ నగర్, గౌరిగూడెం, సిద్దారం రోడ్డ్ తదితర ఏరియాలలో విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి లైన్ క్లీయర్ చేశారు.

# సైబర్ నేరాలపై ప్రజలకు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/ మధిర :** ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధిర టౌన్ సిఐ రమేష్ తెలిపారు. శనివారం మధిర మున్సిపాల్టీ పరిధిలోని పలు ప్రాంతాల్లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.దీనిలో భాగంగా ఆర్‌వి కాంప్లెక్స్ వద్ద కానిస్టేబుల్ కొండ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. బ్యాంకుల పేరుతో మోసాలు, అనుమానిత లింకులు, ఎపికె ఫైల్స్ మోసం, క్యూఆర్ కోడ్ మోసం, సోషల్‌మీడియా వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, డిపి స్కామ్, జాబ్ మోసం, పెట్టుబడి మోసం, కస్టమర్ కేర్ మోసం, గిఫ్ట్ ఆన్‌లైన షాపింగ్ ప్రకటన, డిజిటల్ అరెస్ట్, లోన్ యుపిఐ యాప్ వంటి సోషల్‌మీడియాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి



**ప్రజాపక్షం/ మధిర :** రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణగుప్తలు పేర్కొన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రతి సంవత్సరం సిఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించటం జరుగుతుందని తెలిపారు. మధిర మండలంలోని మధిర, అల్లీనగరం, అంబారుపేట, చిలుకూరు, దెందుకూరు, దిడుగుపాడు, ఖమ్మంపాడు, మడుపల్లి , మహాదేవపురం, మల్లవరం, మాటూరుపేట, మాటూరు తదితర గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ.43,26,500 విలవ గల చెక్కులను అందచేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, వెంకటరమణ, జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, దుంప వెంకటేశ్వరరెడ్డి, ఆదూరి శ్రీను, కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, తలుపుల వెంకటేశ్వర్లు, మోదుగు బాబు, బాహటం వనజ పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/వైరాః** వరద ప్రభావిత ప్రాంతాల వైపు ప్రజలు ఎవరు వెళ్లవద్దు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద పెరిగే ప్రమాదం పొంచి ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైరా ఎస్సై పి.రామారావు తెలిపారు. వైరా రిజర్వాయర్ నీటిమట్టం 20 అడుగులు చేరుకొని అలుగులు పారుతున్నాయి. పర్యాటకులు గాని, ప్రజలు గాని అలుగులు వద్దకు వెళ్లవద్దని అలుగులు వద్ద పర్యాటకులను నిషేధించడం జరిగింది. ఇది అందరూ గమనించాలి. అదేవిధంగా స్నానాల లక్ష్మీపురం వద్ద వైరా నది ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రజలు ఆ వరద ప్రభావ ప్రాంతాల వైపు ఎవరు వెళ్లవద్దు. పోలీసు వారు సూచనలు తప్పనిసరిగా పాటించాలి. లోతట్లు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైరా ఎస్సై పి.రామారావు తెలిపారు.

# వర్షపు నీరు తొలగింపు



**ప్రజాపక్షం/వైరాః** వైరా మండలం తాటిపూడి గ్రామంలో కురిసిన వర్షానికి నీళ్లు పోకుండా నిల్వ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న గ్రామ కాంగ్రేస్ నాయకుడు జవ్వాజి నగరాజు కొంత ఖర్చులతో తీసుకెళ్లి జెసిబి సహాయంతో నీరు నిల్వ ఉన్న ప్రాంతం నుంచి నీటిని తొలగించారు. అదేవిధంగా గ్రామంలో పలుచోట్ల ఉన్న నీరు నిల్వలను తొలగించి రోడ్డు ప్రక్కన శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మధిర పట్టణంలోని శ్రీనిధి పాఠశాలలో శ్రీకష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అందరిని అలరించారు. అలాగే విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టిని కొట్టే కార్యక్రమంలో పాల్గొని ప్రాంగణాన్ని సందడి చేశారు. శ్రీకృష్ణుడి లీలలను గుర్తు చేసే నృత్యాలు, పాటలు పిల్లలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ అండర్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బి.అంజన్నబాబు మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులు అర్థం చేసుకునేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. పండుగల ద్వారా పిల్లల్లో ఆనందం, ఐక్యత, సృజనాత్మకత పెరుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చందు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కమిషనర్‌కు సిపిఐ నేతల శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఏదులాపురంమున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డిని వరంగల్‌క్రాస్‌రోడ్ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఉత్తమ సేవలకు గాను ప్రశంసాపత్రాన్ని అందుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దండి రంగారావు, వెంపటి సురేందర్, రజబెల్లి, కోట శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మనబోయిన పాండురంగా, దేవా, సిపిఐ సోషల్‌మీడియా ఇంచార్జ్ రెబ్బగొండ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి చేయూత



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ 13వ వార్డులో వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న తుమ్మా ఏకాంబరంకి మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ లయన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.16వేలను ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు వుండ్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్, ఏదునూతల బుచ్చిరామారావు, మాదినేని సునీత, పెనుగొండ ఉపేందర్, గద్దె నీరజ, చింతోజు నాగేశ్వరరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, చెరుకూరి శ్రీనివాసరావు, శ్రీసాయి గజానన ఉత్సవ కమిటీ సభ్యులు ఊరుకొండ శ్రీనివాసరావు, కొమిరిశెట్టి శ్రీధర్, ముళ్ళపాటి రంగారావు, వెలిశెట్టి నర్సింహారావు, నాళ్ల గంగాధర్, ఊటుకూరు నర్సింహారావు, గోపిశెట్టి నర్సింహారావు, ముటుకుల రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## నిండుగా ప్రవహిస్తున్న కట్టలేరు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** గత రెండు మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని కట్టలేరు నదికి పెద్ద ఎత్తున వరద రావడంతో నిండుగా ప్రవహిస్తుంది. కట్టలేరు ప్రాజెక్టు ద్వారా సుమారు 2వేల ఎకరాల వరిసాగుకునీరు అందుతుంది. మండల పరిధిలోని రామన్నపాలెం, ఇనగాలి, మొలుగుమాడు సఖినవీడు, తక్కెళ్లపాడు, మీనవోలు, పెగళ్లపాడు , పెద్దగోపవరం, ఎర్రుపాలెం, బనిగండ్లపాడు, చొప్పకట్లపాలెం, రాజులదేవరపాడు, మామునూరు, భీమవరం, అయ్యవారిగూడెం తదితర గ్రామాలకు చెందిన మాగాణి భూములు కట్టలేరు ద్వారా నీరు అందుతుంది. గత సంవత్సరం కట్టలేరులో నీరు లేక చాలా గ్రామాల్లో వరి పంట ఎండిపోయింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో మండలానికి పై ఎత్తున కృష్ణాజిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు కట్టలేరు నిండి పొంగి ప్రవహిస్తుంది. దీంతో ఆయకట్టు రైతులు ఈ సంవత్సరం వరి పంటకు తమ పొలాలకు నీటి ఎద్దడి ఉండదని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా చాలా గ్రామాల్లో భారీ వర్షాలకు వరి నాట్లు వేసిన భూములు నీటిలో మునిగిపోయాయి. మెట్ట పంటలైన పత్తి, మొక్కజొన్న పంటలు కూడా నీటిలో మునిగడంతో రైతులకు నష్టం వాటిల్లింది.

## లంకా కొండయ్యకు ఉత్తమ సేవా అవార్డు



**ప్రజాపక్షం/ మధిర :** ప్రముఖ జానపద మిమిక్రీ కళాకారుడు, ఆశమిత్ర లంకా కొండయ్య శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్య సమక్షంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బానోత్ కళావతిభాయ్ ద్వారా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ సేవా ప్రశంసాపత్రం అందుకున్నారు. లంకా కొండయ్య జిల్లా నుండి వివిధ కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వ ఆరోగ్య పథకాలు, దీర్ఘకాలిక జబ్బులపై తనదైన శైలిలో వివిధ జానపద పౌరాణిక కళల ద్వారా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ప్రచారం చేసినందుకు ఆయన చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందించింది. ఈ సందర్భంగా లంకా కొండయ్య మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావటానికి కృషి చేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. కొండయ్యకు ఈ అవార్డు రావటం పట్ల పట్టణ ప్రముఖులు, పలువురు రాజకీయ నాయకులు, కళాకారులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

## మత్తుపదార్థాలను నిర్మూలించాలి




**ప్రజాపక్షం/గుండాల :** యువత ఉద్యాగ ఉపాది అవకాశాలు లేకపోవడంతో డ్రగ్స్ గంజాయి మత్తుపదార్థాలకు బానిసలౌతున్న పరిస్తితి రాష్ట్రంలో నెలకొందని పివైఎల్ జిల్లా అధ్యక్షులు పూనెం మంగయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలో పోలీస్ స్టేషన్లొ ఎస్సై సైదా రఫూఫ్ ఆద్వర్యలో డ్రగ్స్ నిర్మూలన చేపట్టాలనే గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వూకె శ్రవన్, మోహన్, సమ్మయ్య, మోహన్ రావు, ప్రభాకర్, క్రిష్ణ, సుదాకర్, అలివెందర్,సతీష్, శంకర్, వసంతరావు లు పాల్గొన్నారు.

# కిన్నెరసానికి భారీగా వరద

**- 407 అడుగులకు 405.50 చేరిన నీరు**

**ప్రజాపక్షం/పాల్వంచ :** ఎగువ ప్రాంతాలైన గుండాల, ఆళ్ళపల్లి తదితర ప్రాంతాలలో కురిసిన వర్షాలకు కిన్నెరసాని ప్రాజెక్టులోకి భారీగా వచ్చిన వరదతో కిన్నెర నిండు కుండలా మారింది. ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యం 407 అడుగులు కాగా ప్రస్తుతం 405.50 ఫీట్లకు చేరింది. ఇన్‌ఫ్లో 14 వేయిల క్యూసెక్కులు . దీనితో జలాశయం రెండు గేట్లను ఎత్తి 10 వేయిల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో శని, ఆదివారాలలో మోస్తరు నుండి భారీ, అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. అప్రమత్తమైన అధికారులు కిన్నెరసాని ప్రాజెక్టులోనికి సంధర్శకులను అనుమతించలేదు. క్రిష్ణాష్టమి సెలవు కారణంతో ప్రాజెక్టు అందాలను, ప్రకృతి రమణీయతను ఆస్వాదించడానికి సుదూర ప్రాం తాల నుండి ఎంతో ఆశగా వచ్చిన టూరిస్టులు నిరాశతో వెనుదిరిగారు. గత



రెండు రోజుల నుండి కురిసిన వర్షాలకు కిన్నెరసాని ప్రధానగేటు ముందు వర్షపు నీరు నిలిచి సందర్శకులకు తీవ్ర అసౌకర్యంగా మారింది.

# ఎంఎల్‌ఏ ఆదేశాలతో కదిలిన అధికారులు

**-బస్టాండ్ ఆవరణంలో నిలిచిన నీటిని తొలగించిన అధికారులు**

**ప్రజాపక్షం/పాల్వంచ :** ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు ఆదేశాలతో అధికారులు స్పంధించారు. బస్టాండ్ ఆవరణంలో నిలిచిన నీటిని తాత్కాలికంగా తొలగించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న పాల్వంచ బస్టాండ్ ఇన్‌గేట్ ఆవరణంలో భారీగా వరద నీరు చేరి చెరువును తలపించే విధంగా మారింది. దీనితో బస్టాండ్‌లోకి వెళ్ళే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిలిచిన వరద నీటితో పెరిగిన దోమలతో ప్రయాణీకుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. స్థానిక మున్సిపల్ అధికారులు కానీ, ఆర్‌టిసి అధికారులు ఎంత మాత్రం పట్టించుకోకుండా ఉంటున్నారు. బస్టాండ్ పరిస్థితిని ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకొచ్చారు. స్పంధించిన కూనంనేని సంభంధిత అధికారులకు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నీటిని తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని అందుకు అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పోడుదారులకు 90శాతంపైగా రుణాలు : జారే

**ప్రజాపక్షం/చంద్రుగొండ:** రాష్ట్ర ప్రభుత్వం 90శాతం రాయితీపై పట్టాలున్న పోడు సాగుదారులకు రుణాలు అందజేయనున్నట్లు అశ్వారావుపేట ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ అన్నారు. తొలుత సీఎం సహాయ నిధి చెక్కులను బాధిత లబ్ధిదారులకు అందజేశారు. శనివారం స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోకలగూడెం తుంగారం గుర్రాయిగూడెంలో గల అర్హులైన పోడుదారులకు 90శాతం సబ్సిడీపై మేకలు, పందులు, కోళ్లు పెంపకానికి రుణాలు అందజేయటం జరుగుతుందన్నారు. అర్హులైన వారు స్థానిక పశువైద్య అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో రోడ్లు డ్రైనేజీ పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా పని చేయటం జరుగుతుందన్నారు. పేదవారికి అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి



రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోజ్యా నాయక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, నల్లమోతు రమణా, తుమ్మలపల్లి సురేష్ కాశి, విజయ్, సారేపల్లి శేఖర్, కృష్ణవేణి, రుక్మిణి, కోటేశ్వరరావు, శంకర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన బొగ్గు సరఫరాకు చర్యలు తీసుకోండి



**ప్రజాపక్షం/మణుగూరుః** శనివారం మణుగూరు ఏరియా పర్యటనకు విచ్చేసిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న, జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్‌తో కలిసి ఓసి2, ఓసీ4, మణుగూరు ఓసి గనిని వ్యూ పాయింట్ ద్వారా సందర్శించారు. ఓసి2, ఓసి4 గనుల యందు క్రషర్ల దగ్గర ఉత్పత్తి జరుగుతున్న బొగ్గును పరిశీలించడం జరిగింది. అనంతరం కేసిహెచ్‌పి వద్ద గల బంకర్ నందు రవాణా జరుగుతున్న బొగ్గు నాణ్యతను పరిశీలించడం జరిగింది. వారు అక్కడ జరుగుతున్న పనులను జిఎం దుర్గం రామచందర్‌ని అడిగి తెలుసుకున్నారు. బొగ్గు యొక్క నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయుటకు సరియైన చర్యలు తీసుకొనవలసినదిగా అధికారులకు సూచనలు చేశారు. అనంతరం జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏరియాలోని అన్నీ విభాగాల ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా యొక్క ఉత్పత్తి, ఉత్పాదకత మరియు రవాణా పై సంబంధిత అధికారులు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్) విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న మాట్లాడుతూ 202526 సంవత్సరపు ఏరియా నిర్దేశిత వార్షిక లక్ష్యమైన 115 లక్షల టన్నుల టార్గెట్ ను చేరుకొనుటకు అధికారులు, కార్మికులు, సూపర్ వైజర్లు సమిష్టి కృషితో, రక్షణ పరిధిలో పని చేస్తూ అధికోత్పత్తికి పాటు పడాలి అన్నారు. యంత్ర సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని యంత్ర సామర్థ్యంతో పాటు శ్రమ శక్తిని ఉపయోగించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకటన పెంపొందించాలని, దీనితో పాటు నిర్దేశిత 8 గంటల పనిని పూర్తి స్థాయిలో సద్వినియోగపరిచి ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడేలా చూసి సంస్థ పురోభివృద్ధికి సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని సూచించారు. ఉద్యోగులందరు 8 గంటల సమయాన్ని పూర్తి స్థాయిలో పని చేస్తూ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయడానికి కృషి చేయవల్సినదిగా కోరారు. అనంతరం కొండాపురం భూగర్భ గనిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిఎం(క్వాలిటీ), కొత్తగూడెం రీజియన్ జే. వెంకట రమణ, ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి, ఏజెంట్ కొండాపురం వీరభద్రరావు, పిఓ ఎంఎన్‌జిఓసిక చంద్రశేఖర్, ఏజిఎం(ఐఈడ్) సిహెచ్. రాంబాబు, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరభద్రుడు, డిజిఎం(పర్సనల్) ఎస్. రమేశ్, డిజిఎం (ఈడు), కార్పొరేట్ సురేందర్ రాజు, డిజిఎం(సివిల్) శివ ప్రసాద్, డిజిఎం(కేసిహెచ్‌పి) మధన్ నాయక్ , డిజిఎం(ఫైనాన్స్) ఎం. అనురాధా, ప్రాజెక్టు మేనేజర్ సౌరభ్ సుమన్ , మేనేజర్ మణుగూరు ఓసి బైరెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్ఈ(క్వాలిటీ) నాగ రమేశ్, పికేఓసి సర్వే అధికారి ఎల్. దయాకర్, ఇతర ఉన్నత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి భారీ వర్షం పడే అవకాశం : కలెక్టర్



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** వాతావరణ శాఖ తెలిపిన ట్లుగా, శనివారం సాయంత్రం, రాత్రి సమయంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రస్తుతానికి పెద్ద వర్షపాతం లేనప్పటికీ, రాత్రికి వర్షాల తీవ్రత పెరిగే అవకాశముందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. దీని నేపథ్యంలో జిల్లా రెడ్ అలర్ట్ లో ఉందని కలెక్టర్ పేర్కొని, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి వెంటనే గ్రామాలు, రైతులు, స్థానిక సిబ్బంది ప్రజలకు సమాచారాన్ని చేరవేయాలని ఆదేశించారు. రైతులు ముఖ్యంగా సాయంత్రం తర్వాత వాగులు, పొలాలకు వెళ్లకూడదని హెచ్చరిస్తూ, ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రమాదాల సందర్భంలో లేదా సహాయం కావాలనిపించినప్పుడు, ఇప్పటికే ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములను సంప్రదించవచ్చునని తెలిపారు.

**ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్లు:**

కలెక్టర్ ఆఫీస్, భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ 08744241950, 93929 19743 వాట్సప్, సబ్ కలెక్టర్ ఆఫీస్, భద్రాచలం 08743 232444, 93479 10737 వాట్సప్, ఐటిడీఏ, భద్రాచలం 7995268352 జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు పై నంబర్లకు సమాచారం ఇవ్వగలరని జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట : పాయం





**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు పెద్దపీట వేశామని మహిళలను కోటీశ్వరులను చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో రైతు వేదికలో రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని 549 రేషన్ కార్డులు, రెండు లక్షల 45000రూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, 19 కళ్యాణ లక్ష్మీ చెక్కులు లబ్దిదారులకి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగానే ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, గ్యాస్ సబ్సిడీ, పేదవానికి సన్న బియ్యం, రైతు భరోసా ఇస్తున్నామని అన్నారు. గత పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అయినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అప్పులకు వడ్డీ కట్టుకుంటూ, సంక్షేమంలో ఎక్కడ లోటు రాకుండా చూస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. ఆళ్లపల్లి మండలంలో గత నెలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటనలో ప్రజలు అనిశెట్టిపల్లి నుండి ఆళ్లపల్లికి డబుల్ రోడ్డు అడిగారని వెంటనే స్పందించిన మంత్రి డబుల్ రోడ్డు మంజూరు చేశారని, త్వరలోనే టెండర్‌కి పిలిచి పనులు మొదటు పెడతామని అన్నారు. ఆళ్లపల్లి మండలంలో అర్హులైన ప్రతి పేదవానికి 100శాతం ఇందిరమ్మ ఇల్లులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ఇప్పటికే నియోజకవర్గానికి 6000 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించామని తెలిపారు. అనంతరం మండల అధికారులతో మండలంలోని సమస్యలపై ఆరా తీశారు. ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని మండలంలోని ప్రజలకు నాణ్యమైన వైద్యం, విద్య, కరెంటు, రైతులకు సలహాలు, ఇవ్వాలని అధికారులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో డి శ్రీనివాస్, పిఆర్ డిఈ రామనాథం, పిఆర్ ఏఈ వినీత్, ఏవో అనిల్‌కుమార్, ఎంఈవో శాంతారావు, డాక్టర్ సంఘమిత్ర, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాయం రామనర్సయ్య, మాజీ ఎంపీపీలు పెండకట్ల పాపారావు, పడిగ సమ్మయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి : జారే





**ప్రజాపక్షం/చంద్రుగొండ :** ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్లకు గృహ ప్రవేశం చేయనున్నట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అశ్వారావుపేట ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు. తొలుత సభా స్థలాన్ని హెలిప్యాడ్ గ్రౌండ్‌ను పరిశీలించారు. శనివారం బెండాలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం పర్యటనలో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రంలోనే జిల్లా నిర్మాణంలో ముందంజలో ఉందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి బెండాలపాడు పర్యటనకు వస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్‌పి రోహిత్ రాజ్, హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్, నాయకులు భోజ్యా నాయక్, కృష్ణారెడ్డి, నల్లమోతు రమణ, ఫజల్ బక్ష, సారేపల్లి శేఖర్, బొర్రా సురేష్, పాల్గొన్నారు.

# పాలేరు ప్రజలకు వరంలా సిఎంఆర్‌ఎఫ్



**ప్రజాపక్షం/కూసుమంచి:** పేదల కష్టాలు తీర్చడమే ప్రజాప్రతినిధి నిజమైన ధర్మమని నమ్మే తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారు. కూసుమంచి ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండల పరిధిలోని సీఎంఆర్‌ఎఫ్ లబ్దిదారులకు శుక్రవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూసుమంచి ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయం ఇన్‌చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా పాలేరు నియోజకవర్గానికి చెందిన 400 మందికి పైగా లబ్దిదారులకు రూ ఒక కోటి విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంత్రి పొంగులేటి చొరవతో వస్తున్నాయన్నారు. అందులో భాగంగా కూసుమంచి మండల పరిధిలోని 90 మంది లబ్దిదారులకు సుమారు రూ 30,29000 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సిడిసి ఛైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, కూసుమంచి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతులు తీసుకోవాలి




**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:**గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు పోలీస్ శాఖ ద్వారా అనుమతులు తీసుకోవాలని సిఐ సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆళ్లపల్లి స్థానిక పోలీస్ స్టేషన్‌లో గణేష్ మండపాల నిర్వహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రులలో డీజేలకు అనుమతి లేదని, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించి, భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలన్నారు. ఈసమావేశంలో ఎస్ఐ ముత్తినేని సోమేశ్వర్, కానిస్టేబుల్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు గౌరిశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరరావు, సంక ప్రభాకర్, నరెడ్ల వెంకన్న, యువకులు గుండెబోయిన రామకృష్ణ, తులం నాగరాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు ప్రారంభించిన ఎంఎల్‌ఏ పాయం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల పరిధిలోని పలు గ్రామాలలో 35లక్షల వ్యయంతో సీసీ రోడ్లను ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. మండలంలోని రామచంద్రుని గుంపు, రాయపాడు, ముత్తాపురం, జిన్నలగూడెం, తిర్లపురం, మైలవరం గ్రామంలో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వమ అమలు పరుస్తున్న పథకాలను గ్రామస్తులకు తెలిపారు. వైద్య సిబ్బందికి విష జ్వరాలు, వ్యాధులు సోకకుండా ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు చేపట్టాలన్నారు. గ్రామస్తులు పలు సమస్యలపై దరఖాస్తు రూపంలో ఎంఎల్‌ఏకి విన్నవించుకోగా అధికారులను ఆ యొక్క సమస్యలు పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, పీఆర్ డీఈ రావనాథం, పిఆర్ ఏఈ వినీత్, ఎంఈవో శాంతారావు, వైద్యులు సంఘమిత్ర, మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు, మండల అధ్యక్షులు పాయం రామ నరసయ్య, మండల నాయకులు వాసం శ్రీకాంత్, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి




**ప్రజాపక్షం/కారేపల్లి:** తుఫాన్ వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ నాయకులు గుగులోత్ తేజ నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో తుఫాన్ వర్షానికి పత్తి చేలు, మొక్కజొన్న అంతర్ పంటలు పూర్తిగా నీటిలో మునిగిపోయాయని, అప్పులు తెచ్చి పంటలు ఏస్తే తుఫాన్ ప్రభావం వల్ల, పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం, మండల అధికారులు సమగ్ర సర్వే చేసి నష్టపోయిన రైతుకలు నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు పుల్లకాని సత్తిరెడ్డి, ధరావత్ సక్రు నాయక్, రావుల నాగేశ్వరరావు, తాటి పాపారావు, భూక్య నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు





**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలంలో తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు కురుస్తున్న వానకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు మార్గాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పేరుపల్లి సమీపంలోని బుగ్గవాగుపై ఉన్న వంతెనపై నుండి నీళ్లు ప్రవహిస్తుండటంతో ఆ మార్గంలోని ఐదు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా పేరుపల్లిపై ఉన్న బ్రిడ్జిని నిర్మించుకోవడంతో ఐదు ఆరు గ్రామ ప్రజలకు ఇబ్బందికి గురవుతున్నారు. అదే విధంగా పత్తి చేనులో, పొలాల నీట మునిగి రైతులకు నష్టాన్ని వాన చేకూర్చింది. ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## కార్మికులకు హై పవర్ వేతనాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/ఇల్లందుః** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 అమలు చేయాలని, హైపవర్ వేతనాలు కల్పించాలని, పిఎఫ్ ని సక్రమంగా లెక్క కట్టాలని, హాస్పటల్ సౌకర్యాలు కల్పించాలని, ఖాళీ క్వార్టర్స్ ను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈ నెల 22న ప్రజాభవన్ కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లెల వెంకటేశ్వర్లు, తాళ్లూరి కృష్ణ , కేరఘు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం

**-జోరుగా ప్రవహిస్తున్న రిజర్వాయర్ అలుగులు**
**-స్నానాల లక్ష్మీపురం, సిరిపురం గ్రామానికి నిలిచిపోయిన రాకపోకలు**
**-వరద ప్రవాహ ప్రాంతాల్లో పోలీస్ బందోబస్త్**









ప్రజాపక్షం/వైరా: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వైరా మండలంలో వైరా రిజర్వాయర్ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. వైరా రిజర్వాయర్‌లోకి భారీగా నీరు నీరు చేరడంతో 20.5 అడుగులు నీరు చేరుకుంది. దీంతో రిజర్వాయర్ అలుగులు జోరుగా పారుతున్నాయి. రిజర్వాయర్ అలుగులు పారడంతో వైరా నది వరద ప్రవాహంతో పుంతలు తొక్కుతుంది. లోతట్టు ప్రాంతమైన లక్ష్మీ పురం వద్ద సిరిపురం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వైరా ఎస్సై పి.రామారావు పోలీస్ సిబ్బందితో కలిసి వరద ప్రవాహ ప్రాంతాల వద్ద ఎలాంటి నష్టం జరగ కుండా ముందస్తు చర్యలు చేపట్టారు. రాకపోకలకు పూర్తిగా నిలిపివేసే విధంగా ఏర్పాట్లు చేశారు. వైరా రిజర్వాయర్ అలుగులు జోరుగా పారు తుండటంతో రిజర్వాయర్‌కు వెళ్లే ప్రాంతాలను పోలీస్‌లు అదుపులోకి తీసుకున్నారు. రిజర్వాయర్ వైపు ఎవరిని పోకుండా వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించారు. లోతట్టు ప్రాంతాల్లో వైరా మున్సిపాల్ కమిష నర్ చింతా వేణు పర్యటించి వరద ప్రవాహ ప్రాంతాల్లో ఉన్నవారిని కేంద్రంలోకి తరలించి వారికి ఏర్పాట్లు చేపట్టారు. అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు వరద ప్రవాహ ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది.

# విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



ప్రజాపక్షం/వైరా: వైరా నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల విద్యుత్‌శాఖ అధికారులతో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా తీరుతెన్నులను అభివృద్ధి పనులను సమీక్షించారు. నియోజకవర్గంలో నూతనంగా చేపట్టాల్సిన విద్యుత్ సబ్‌స్టేషన్‌లను, గ్రామాల్లో కావాల్సిన విద్యుత్ లైన్‌ల ప్రతిపాదనలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఇళ్లపై నుంచి వెళుతున్న లైన్‌లను తొలగించుటకు కావాల్సిన అంచనా ప్రతిపాదనలను చేయాలని ఆదేశించారు. గిరిజనుల వ్యవసాయ బావులకు విద్యుత్ లైన్‌లు వేయుటకు అటవీశాఖ అభ్యంతరాలను పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసచారి, డివిజనల్ ఇంజనీర్లు బండి శ్రీనివాసరావు, నంబూరి రామారావు, రాములు, బద్రు పవార్, సంబంధిత నియోజకవ్గ ఏడిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన కల్లూరు క్రీడాకారులు



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక య్యారు. జిల్లా స్థాయి పోటీలు ఆగస్టు 15న జరగగా ఆ పోటీలలో కల్లూరు కు చెందిన పి. అనూష, బి నాగేశ్వరి, ఎస్ ఉమాలత, బాలికల విభాగం నందు కాగా బాలుర భాగము నందు కోట రామ్ ముత్యాలు ఎంపిక జరిగినట్లు పాఠశాల ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి నివేదిత, వ్యాయామ ఉపాధ్యాయులు భీమా వీరరాఘవయ్య లు వారిని అభినందించారు. ఈ నెల 18, 19 తేదీలలో హైదరాబాద్ ఇబ్రహీంపట్నం నందు జరిగే జాతీయ స్థాయి ఎంపిక పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/సత్తుపల్లి: మండల పరిధిలోని రుద్రాక్షపల్లి, తాళ్ళమడ గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సత్తుపల్లి శాసన సభ్యురాలు డా. మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ శనివారం పరిశీలించారు. నేరుగా లబ్ధిదారుల ఇండ్లకు వెళ్ళి లబ్ధిదారులను కలిసి ముచ్చటించారు. బిల్లుల మంజూరులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా , ఇండ్ల నిర్మాణం ఏ విధంగా సాగుతుంది తదితర విషయాలను లబ్ధిదారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా నాయకురాలు కుమారి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, చల్లగుళ్ల కృష్ణయ్య కమల్ పాషా, మానుకోట ప్రసాద్, పింగుల సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అండగా హస్తం పార్టీ

**ఇంటింటికి వెళ్లి చెక్కులు అందించిన ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి**



ప్రజాపక్షం/సత్తుపల్లి: అందరికీ అండగా హస్తం పార్టీ ఉంటుందన్నారు సత్తుపల్లి శాసనసభ్యురాలు డా. మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్. ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే ఆయా లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. పట్టణంలోని 5, 17వ వార్డ్, జవహర్ నగర్, ఎన్టీఆర్ నగర్, బైపాస్ రోడ్, మసీద్ రోడ్ తదితర కాలనీలలోని లబ్ధిదారుల ఇండ్లకు వెళ్ళి స్వయంగా లబ్ధిదారులను కలిసుకుని చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులం, మతం చూడకుండా పార్టీ ఏమిటా అని ఆలోచించకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, మండల పార్టీ అధ్యక్షుడు శివ వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, పింగుల సామ్యూల్, దొడ్డా శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, మాజీ కౌన్సిలర్స్ రాంబాబు , నాగలక్ష్మి, పద్మజ్యోతి, నాగుల్ మీరా, మానుకోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ప్రజాపక్షం/సత్తుపల్లి: మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలోని కృష్ణుడి ఆలయంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, రాష్ట్ర నాయకులు ఈవి రమేష్, నియోజవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరరాజులు ఉట్టి కొట్టి జన్మాష్టమి విశిష్టతను చాటారు.ఈ కార్యక్రమంలో నాయకులు భాణోత్ విజయ్, పాలకొల్లు శ్రీనివాస్, చంటి, కాకినాడ శ్రీనివాస్, కాకినాడ వెంకటేశ్వర్లు నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

# యుద్ధప్రాతిపదికన పంట నష్టంపై సర్వే నిర్వహించాలి

**- కౌలు రైతులకు ఎకరాకు రూ.50వేలు పరిహారం చెల్లించాలి**
**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని**



ప్రజాపక్షం/ బోనకల్ : గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని, వెంటనే యుద్ధ ప్రాతిపదికన పంట నష్టంపై సర్వే నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రావినూతల, గార్లపాడు, రామాపురం తదితర గ్రామాల్లో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి, ఇతర పంటలను శనివారం ఆ సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు,, రైతు సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పాపినేని రామనర్సయ్య దొండపాటి నాగేశ్వర రావు రైతులతో కలిసి పరిశీలించారు. రావినూతల గ్రామానికి చెందిన బోయినపల్లి చిన్నగోవింద పత్తి పొలాన్ని వారు పరిశీలించి పెట్టుబడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎకరాకు సుమారు రూ.25వేలు పెట్టుబడి పెట్టినట్లు తెలపగా కౌలు రైతులు పెట్టుబడి కలిపి సుమారు రూ.50వేలు వరకు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. తుఫాన్ ప్రభావంతో కురిసిన అకాల వర్షాల వలన ప్రధానంగా పత్తి పంట జిల్లా వ్యాప్తంగా దెబ్బతిన్నదన్నారు. అకాల వర్షాల వలన దెబ్బతిన్న పంట నష్టంపై వ్యవసాయశాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన సర్వే నిర్వహించాలని, ఆ సర్వే ఆధారంగా రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా కౌలు రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా యూరియా కొరత తీవ్రంగా ఉందన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్య.కా.సం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు చింతలచెర్వు కోటేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు కొమ్మినేని నాగేశ్వరరావు, నాయకులు దొండపాటి సత్యనారాయణ ఎర్రగాని నాగరాజు, జోనిబోయిన గురవయ్య, తాతా లక్ష్మీ నారాయణ, వట్టికొండ రమేష్, యడ్లపల్లి రామారావు, గుండు సైదులు, తాళ్లూరి బాబు, బాధిత రైతులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి




ప్రజాపక్షం/కల్లూరు: గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరిగా ఆన్లైన్లో తీసుకోవాలని కల్లూరు ఎస్సై హరిత ఉత్సవ కమిటీలను కోరారు. కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో త్వరలో వినాయక ఉత్సవాలను నిర్వహించబోతున్నట్లు అలాంటివారు ఆన్లైన్లో అనుమతులు తీసుకొని ఉండాలని, మైకు ధ్వని తక్కువగా ఉండాలని, నిర్ణీత సమయంలో నిమజ్జనాలు చేయాలని తప్పనిసరిగా రాత్రికాల సమయంలో ప్రతిరోజు ఒక్కరు మండపాలలో ఉండాలని వారు గణేష్ ఉత్సవ కమిటీలకు తెలిపారు. ప్రభుత్వ నిబంధన ప్రకారము ఉత్సవాలను భక్తులు క్రమశిక్షణ పద్ధతిలో జరుపుకొని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడుచుకోవాలని కోరారు.

# సిపిఐ సీనియర్ కార్యకర్త వేర్పుల ఇన్నమ్మ మృతి

## - సంతాపం తెలిపిన సాబీర్ పాషా



ప్రజాపక్షం/మణుగూరు : మండల పరిధిలోని సమితి సింగారం పంచాయితీకి చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త వేర్పుల ఇన్నమ్మ అనారోగ్యంతో మృతి చెందారు . విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎకెకే సాబీర్ పాషా ఆమో భౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వా వెంకటేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, మండల, పట్టణ కార్యదర్శులు జక్కుల రాంబాబు, దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సోదె కుటుంబరావు, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, గడ్డం వెంకటేశ్వర్లు, రాయల బిక్షం, వేర్పుల నరేష్, రాములు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# 24న పురిమళ్ల ఫౌండేషన్ వార్షిక మహోత్సవం

ప్రజాపక్షం/ ఖమ్మం : పురిమళ్ల ఫౌండేషన్ వార్షిక మహోత్సవాన్ని ఈనెల 24న ఖమ్మం బివికె హాల్‌లో నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉపేందర్‌రావు, పురిమళ్ల సునంద లు తెలిపారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సునంద మాట్లాడుతూ తనకు గుర్తింపు తెచ్చిన అక్షర రుణం తీర్చుకునేందుకు 2019లో పురిమళ్ల ఫౌండేషన్‌ను ప్రారంభించా మన్నారు. మాతాత నేర్పిన విలువలతో కూడిన జీవితం నాది అన్నారు. అమ్మ తర్వాత అమ్మగా సేవలు అందించిన తన సోదరి అత్త, భర్తల రాక్షతత్వానికి బలైందని ఆ ఘటనను ఇతివృత్తంగా తీసుకుని మా తాత, సోదరి పేరుతో కథలు, కవితల పోటీలు నిర్వహిస్తూ నగదు పురస్కారాలు అందజేస్తున్నామన్నారు. మా అత్త, మామ బోగోజు సముద్రమ్మ, పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారం అందజేస్తున్నామన్నారు. ప్రతి ఏడాది ఖమ్మం జిల్లాలోని సాహితీవేత్తలకు ఈ పురస్కారం ద్వారా రూ. 10వేల నగదు బహుమతిని అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది ప్రముఖ కవి మాల్యాశ్రీకి అందిస్తున్నామన్నారు. ఈనెల 24న జరిగే కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రముఖ కవులు, ముఖ్యులు అతిథులుగా హాజరుకానున్నారని జిల్లాలలోని సాహితీవేత్తలు, కవులు, కళాకారులు, రచయితలు హాజరుకావాలని ఉపేందర్‌రావు, సునంద లు కోరారు. మీడియా సమావేశంలో అక్షరాల తోవ నిర్వాహకులు నామ పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

ప్రజాపక్షం/ తల్లాడ : ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి పంటలను సాగు చేస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. శనివారం తల్లాడలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో కమిటీశాఖ కార్యదర్శుల సంయుక్త సమావేశం రాజబోయిన సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ వ్యవసాయ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడిచినా పంటలకు ప్రధానమైన రసాయనిక ఎరువు యూరియా సరఫరా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాల్సిన యూరియాను కేంద్ర ప్రభుత్వం అందించకుండా తెలంగాణ రైతాంగంపై వివక్ష చూపుతుందని, దేశంలో అత్యధికంగా వరి పండించే తెలంగాణ అన్నదాతలకు అన్యాయం చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, షేక్.నన్నెసాహెబ్, షేక్.మస్తాన్, ముచ్చింతల చెన్నయ్య, చల్లా నాగేశ్వరరావు, కట్టా దరగయ్య, మేడి భిక్షం తదితరులు పాల్గొన్నారు.



# పాలనను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రజాపక్షం/నేలకొండపల్లి : స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము కాంగ్రెస్‌కు లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు దేవకీ వాసుదేవరావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం మాజీ ప్రధాని ఏబీవాజ్పేయ్ వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పంచాయతీ పాలకవర్గాలు గడువు ముగిసి రెండేళ్లు దాటినా...ఎన్నికలు నిర్వహించలేని దుస్థితిలో ఉన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వర్గ పోరు వలన పాలన ను గాలికొదిలేసి, సొంత ఏజెండా ను అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో అధికారం కోసం ఆరు గ్యారంటీలు 420 హామీలు ఇచ్చారని అన్నారు. కానీ నేడు ఆచరణలో విఫలమయ్యారని అన్నారు. సానిక సంస్థల కు నిధులు ఇవ్వకుండా నిర్వీరం చేస్తున్నారని మండిపడ్డారు. కనీసం బ్లీచింగ్ కు కూడ నిధులు లేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. రేవంత్ రెడ్డి కుర్చీ ని కాపాడుకోవటానికి ఆరాటపడుతున్నారని అన్నారు. రాష్ట్రం ను కుటుంబం అంతా పాలన చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ కు ఇవే చివరి ఎన్నికలు అన్నారు. బీజేపీ కి పట్టం కట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ఆర్టీఐ సమాచారం ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీఅత్యధిక స్థానాలు గెలిపించాలని సూచించారు. అందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని శ్రీ సామాజిక వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. వాజ్పేయ్ దేశం కు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భువనాసి దుర్గారావు, రవికుమార్, మన్నె కృష్ణారావు, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మల్లేబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, బాజా రామకృష్ణ, కొండా హర్ష, పురాణం దివాకర్, శివయ్య, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య కుటుంబాన్ని పరామర్శించిన సాబీర్ పాషా



ప్రజాపక్షం/మణుగూరు : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య కుటుంబాన్ని శనివారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్య మరణం పార్టీకి, కుటుంబానికి తీరని లోటని, ఈ ప్రాంత పేద ప్రజలు అండను కోల్పోయారని అన్నారు ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకన్న, మువ్వా వెంకటేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, అనంతనేని సురేష్ జక్కుల రాంబాబు, దుర్గ్యాల సుధాకర్, సోదె కుటుంబరావు, రాయల బిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సీతారాములు,ఎడారి రమేష్, బాడిస సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి పొంగులేటి పర్యటన

ప్రజాపక్షం/ ఖమ్మం : రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి బయలుదేరి కూసుమంచి, నేలకొండపల్లి, ఏదులాపురం మున్సిపాలిటీల్లో జరిగే ప్రైవేటు కార్యక్రమాలకు హాజరవుతారు. ఖమ్మం నగరంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో జరిగే కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. లక్ష్మిదేవిపల్లి మండలంలోని ఇల్లందు గెస్ట్‌హౌజ్‌లో ఆదివారం రాత్రి బస చేయనున్నారు.

## అప్రమత్తంగా ఉండండి : మంత్రి తుమ్మల

ప్రజాపక్షం/ ఖమ్మం : మున్నేరు పరివాహక ప్రాంతంలో వర్షాలు కురుస్తున్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. మున్నేరు, ఆకేరు పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని మున్నేరుకు వరద వస్తే ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 12 మున్సిపల్ డివిజన్లలో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతాయన్నారు. అత్యవసర సాయం ప్రజలకు అందించేందుకు సిద్ధంగా ఉండాలని, అవసరమైన చోట పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలించాలన్నారు. ఇప్పటికే మున్నేరు 15 అడుగుల చేరువలో ప్రవహిస్తుందని ఆయన తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## ప్రాచీన గ్రంథాలయాలను పరిరక్షించాలి

ప్రజాపక్షం/ ఖమ్మం : ప్రాచీన గ్రంథాలయాలను పరిరక్షించాలని రాష్ట్ర గ్రంథాలయ సంఘం ప్రధాన కార్యదర్శి రవికుమార్ కోరారు. తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న బృందం ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కుక్కునూరు, బూర్గంపాడు, భద్రాచలం, దుమ్ముగూడెం గ్రంథాలయాలను పరిశీలించారు. చారిత్రిక వారసత్వ సంపద కలిగిన గ్రంథాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రవికుమార్ తెలిపారు. 1924 లోనే కుక్కునూరు గ్రంథాలయం, బూర్గంపాడు గ్రంథాలయం 1925లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ గ్రంథాలయాలు ఎందరికో విజ్ఞాన వికాసాన్ని అందజేశాయని ఆయన తెలిపారు. ఈ బృందంలో డా॥ యాకూబ్, డా॥ దుర్గాప్రసాద్, డా॥ మల్లేష్ తదితరులు ఉన్నారు.

## గంగారం ఏఈకి ఉత్తమ ఉద్యోగి అవార్డు



ప్రజాపక్షం/సత్తుపల్లి: సత్తుపల్లి మండలం గంగారం రూరల్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ అనుమోలు కావ్యకు ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆమెకు అవార్డ్ అందజేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి విద్యుత్ శాఖ ఏడిఈ, డిఈతో సహా తోటి అసిస్టెంట్ ఇంజనీర్లు ఆమెను అభినందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నుంచి ఇటీవల సత్తుపల్లి రూరల్ ఏఈ గా బదిలీపై వచ్చిన ఆమెకు ఉత్తమ ఉద్యోగి అవార్డ్ లభించటం పట్ల విద్యుత్ శాఖ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు



ప్రజాపక్షం/సత్తుపల్లి: వేంసూరు మండలంలో విధులు నిర్వర్తిస్తున్న టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ కే వెంకటరత్నంకు బెస్ట్ ఉద్యోగి అవార్డు లభించింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆయనకు అవార్డ్ అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి రఘు, రూరల్ సిఐ, టౌన్ సిఐలు అభినందించారు. వెంకటరత్నంకు రావటం పట్ల తోటి కానిస్టేబుళ్ళు హర్షం వ్యక్తం చేశారు.

# పరవళ్లు తొక్కుతున్న మున్నేరు





-మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువలో ప్రవాహం
-జిల్లా వ్యాప్తంగా పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
-వైరా చెరువుకు పోటెత్తిన వరద
-పలు గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు






**ప్రజాపక్షం/ ఖమ్మం :** అల్పపీడనం కారణంగా రెండు, మూడు రోజుల నుంచి మున్నేరు పరివాహక ప్రాంతమైన మహబూబాబాద్, నల్గొండ, ఖమ్మం జిల్లాలో కురుస్తున్నవర్షాల కారణంగా మున్నేరుకు వరద పోటేత్తుతుంది. శుక్రవారం రోజు శాంతించినట్లు కనిపించిన మున్నేరు శనివారం ఉదయం నుంచి క్రమేపి పెరుగుతూ వచ్చింది. సాయంత్రం ఐదున్నర గంటల సమయానికి 15.5 అడుగులకు చేరుకుంది. అర్ధరాత్రి సమయానికి 17 అడుగులకు చేరుకుంటుందని మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరుగుతుందని అధికార యంత్రాంగం తెలిపింది. ఇప్పటికే మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికార యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుంది. కారేపల్లి మండలంలో 61.4 మిల్లీ మీటర్ల వర్షం కురవడంతో బుగ్గవాగు పొంగడం కారణంగానే మున్నేరుకు తీవ్ర స్థాయిలో వరద వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కొణిజర్లలో ఏడు సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. వైరాలో 55.4 మిల్లీ మీటర్లు, ఏన్కూరు మండలంలో 46.7 మిల్లీ మీటర్లు, కూసుమంచిలో 47.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. బోనకల్ మండలంలో పెద్ద వాగుకు వరద రావడంతో చుట్టు ఉన్న పంట పొలాలను ముంచెత్తింది. వరి, ఉద్యానవన పంటలు నీట మునిగాయి. పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మధ్యతరహా ప్రాజెక్టు అయినా వైరాకు వరద ఉధృతి కొనసాగుతుంది. శనివారం సాయంత్రానికి 22 అడుగుల మేర వరద చేరడంతో అలుగులు ప్రమాద స్థాయిలో ప్రవహిస్తున్నాయి. లక్ష్మి పురం గ్రామం దగ్గర వైరా నదిపై రాకపోకలు నిలిచిపోయాయి. ఎర్రుపాలెం మండలంలోని కట్టలేరు ఉధృతంగా ప్రవహిస్తుంది. నేలకొండపల్లి మండలంలో నాచేపల్లి, బైరవునిపల్లి గ్రామాల్లో భారీ వర్షంతో పంట పొలాలు నీటమునిగాయి. కిన్నెరసానికి వరద పోటెత్తడంతో రెండు గేట్లు ఎత్తి 10వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. కారేపల్లి మండలంలో ఏడు సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు కావడంతో మాధారం, కారేపల్లి ప్రధాన రహదారిపై పేరేపల్లి వద్ద రాకపోకలు నిలిచిపోయాయి. మెట్ట పంటలు వర్షాలకు దెబ్బతీనే అవకాశం ఉంది. ముఖ్యంగా పత్తి, అపరాల పంటలకు నష్టం వాటిల్ల నుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా వాతావరణ శాఖ శనివారం సాయంత్రం నుంచి ఆదివారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. జానకి పురం వద్ద దశాబ్దాల నాటి ఊడలమర్రి నేలకూలడంతో అధికారులు వెంటనే తొలగింపు చర్యలు చేపట్టి రాకపోకలను పునరుద్దరించారు.

---

## శిథిలావస్థ భవనాల్లో వైద్య సేవలు..!

**ఎప్పుడు కూలుతుందోనని భయపడుతున్న రోగులు**







**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరులోని ప్రాంతీయ వైద్యశాలలో ప్రభుత్వ ఆసుపత్రి పెచ్చులూడి పడుతుండటంతో ఆసుపత్రికి వచ్చేవారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 50 సంవత్సరాలుగా ఇక ఉన్న పాత బిల్డింగులలో నూతనంగా 10 కోట్లతో మంజూరైన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆరోగ్య వైద్య విధాన పరిషత్ వారి ఆధ్వర్యంలో 50 మంచాలు పట్టే వైద్య సేవలు నూతనంగా మంజూరు కాగా పాత భవనాలలోనే వైద్య సేవ లు అందిస్తున్నారు. పాత భవనాలలోనే వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య సేవలు, హోమియో వైద్య సేవలు , ఇదే ఆసుపత్రిలో మూడు రకాల వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సేవలు అందిస్తే సమయంలో వైద్యులు బిక్కుబిక్కు మంటూ వైద్యులకు సేవలందిస్తున్నారు. ఎప్పుడు మీద పెచ్చులుడు పడుతుందో పైకి చూస్తే చూస్తూ భయ భ్రాంతులకు గురవుతూ సేవలను అందిస్తూ ఉన్నారు. ఈ సమయంలో ఇదే ఆసుపత్రిలో వర్షాకాలంలో సేవలు అందించాలంటే గదులలో నీరు నిలవబడి అంతా తడిసి ఇబ్బందికరంగా ఉంది. దీంతో రోగులు ఆసుపత్రికి రావాలంటే అంత ఆలోచనలో ఉన్నారు. ప్రస్తుతము వర్షాకాలం సీజనల్ వ్యాధులు వచ్చే సమయంలో రోజువారి ఓపి 100కు తగ్గటం లేదని వైద్యులు తెలుపుతున్నారు. ప్రధానంగా వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో రూ 10 కోట్లతో మంజూరైన నూతన భవనం పూర్తయిన కూడా ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఈ భవనం ఖండన దశలో ఉండగా అదే భవనంలో వైద్య సేవలు నిర్వహిస్తున్నారు. ఆపైగా రోగులు ఒకే మంచంపై ఇద్దరు పడుకొని వైద్యం పొందుతున్నారు. మండల ప్రజలు నూతనంగా నిర్మించిన వైద్యశాలను ప్రారంభించి ప్రజలకు అన్ని సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. ఈ ప్రధాన ఆసుపత్రి కల్లూరు, తల్లాడ మండలాలకు చెందిన ప్రజలు వైద్య సేవలను పొందుతారు.

## ప్రమాదాల మలుపు..!

**-అధికారుల పర్యవేక్షణ లోపంతో అనునిత్యం ప్రమాదాలు**






**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** కొత్తగూడెం పట్టణం నుండి లక్ష్మిదేవి పల్లి మండలంలోని హేమచంద్రపురం మీదుగా ఇల్లందు వెళ్లేందుకు నిర్మించిన రోడ్డు మార్గంలో వాహనదారులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. మండల పరిధిలోని జుబ్లిపురం గ్రామం నందు గల రోడ్డు మలుపులో అనేక వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ మూలమలుపు ప్రమాదాలకు అడ్డాగా మారింది. ఆర్ అండ్ బి, పంచాయతీ మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపబుష్టంగా ఉంది. అతి ప్రమాదకరమైన ఈ మలుపులో అనేక భారీ వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇటీవల కాలంలో పలుమార్లు వాహనాలు పల్టీలు కొట్టిన సంఘటనలు చాలా ఉన్నాయి. వాహన చోదకుల ప్రమాదాలకు సైతం ఈ మలుపు నిలయంగా మారింది. ప్రతి నిత్యం వందల వాహన దారులు ఈ రహదారి గుండానే ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. కొత్తగూడెం పట్టణానికి ఒక ప్రక్క బైపాస్ రోడ్డుగా ఈ రహదారి పేరు గావించింది. ఇల్లందు, మహబూబాబాద్ తదితర పట్టణాల నుండి సైతం వాహనదారులు ఈ రహదారి గుండానే ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. సమీప గ్రామాల ప్రజలు రైతువారి పనులకు ఈ రోడ్డు మార్గం గుండానే వెళ్తుంటారు. కొన్ని సందర్భాల్లో ఈ రోడ్డు మార్గంలో ప్రమాదం బారినపడి ప్రాణాలను సైతం కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. అనునిత్యం రద్దీగా ఉండే రోడ్డు మార్గ నిర్మాణ పనులను ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి సరైన మార్గాన్ని నిర్మించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి

**ప్రజాపక్షం/సత్తుపల్లిః** పట్టణంలోని బాజాపా కార్యాలయంలో మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజ్ పాయ్ వర్దంతి వేడుకలు శనివారం పట్టణ అద్యక్షుడు బాణోత్ విజయ్ ఆద్వర్యంలో నిర్వహించారు. వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్ళులర్పించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంద శివ, పాల కొల్లు శ్రీనివాస్ తుర్లపాటి సాయి, తుర్లపాటి శివ,గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న ఫోన్లు రికవరీ

**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కారణాలతో పొగొట్టుకున్న సెల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అందజేశామని స్థానిక ఎస్ఐ ఎం సోమేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ నరసింహారావు, కానిస్టేబుల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

